



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
డిసెంబరు 21, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## మత విద్వేషాలకు చోటు లేదు: సీఎం రేవంత్

**ఇతర మతాలను కించపరిస్తే కఠిన చర్యలు..**

**కర్ణాటక తరహాలో ప్రత్యేక చట్టం**

**అన్ని మతాలకు సమాన గౌరవమే ప్రభుత్వ విధానం**

**సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణను నంబర్‌వన్‌గా నిలబెడతాం**

హైదరాబాద్, డిసెంబరు 20:తెలంగాణలో మత విద్వేషాలకు ఎలాంటి స్థానం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ మతాన్ని ఆచరిస్తూనే ఇతర మతాలను గౌరవించాలన్నారు. మత ప్రాతిపదికన ద్వేష ప్రసంగాలు, దాడులు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.ఇతర మతాలను కించపరిస్తే శిక్షించేలా కర్ణాటక తరహాలో ప్రత్యేక చట్టాన్ని శాసనసభలో తీసుకువస్తామని సీఎం ప్రకటించారు. ఇప్పటికే ఉన్న చట్టాలను మరింత కఠినంగా సవరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అన్ని మతాలకు సమాన గౌరవం కల్పించడమే ప్రజా ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు.శనివారం ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మానవ సేవయే మాధవ సేవ అని, ద్వేషాన్ని కాదు ప్రేమను పంచాలని ఏసు క్రీస్తు బోధనలు సూచిస్తున్నాయని పేర్కొన్నారు. అదే ప్రజా ప్రభుత్వానికి దిక్సూచి అని అన్నారు.మైనారిటీలకు అందించే సంక్షేమం ఎవరి దయ కాదని, అది వారి హక్కు అని సీఎం స్పష్టం చేశారు. క్రైస్తవులు, ముస్లింలు ఎదుర్కొంటున్న స్మశానవాటికల సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. డిసెంబరు నెల తెలంగాణ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేకమైనదని పేర్కొన్నారు.సంక్షేమ పథకాల అమలులో ఎన్ని అడ్డంకులు వచ్చినా (మిగతా 2వ పేజీలో)

## ఆధునికత ఆధ్యాత్మికతల సమ్మేళనమే మన బలం: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



హైదరాబాద్: ఆధునికతతో పాటు ఆధ్యాత్మికత సమన్వయమే భారత నాగరికతకు అతిపెద్ద బలమని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ సంస్థ 21వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం గచ్చిబౌలిలోని శాంతి సరోవర్‌లో నిర్వహించిన 'భారతదేశ శాశ్వత జ్ఞానం: శాంతి, ప్రగతికి మార్గాలు' అంశంపై జరిగిన సదస్సులో రాష్ట్రపతి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజం వేగంగా మారుతున్నదని, ఆ మార్పులతో పాటు మానసిక ఆరోగ్య సమస్యలు, సామాజిక సంఘర్షణలు, పర్యావరణ అసమతుల్యత, మానవీయ విలువల క్షీణత వంటి అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. కేవలం భౌతిక అభివృద్ధి మాత్రమే మనిషికి నిజమైన సంతోషం, శాంతిని అందించలేదని, అంతర్గత స్థిరత్వం, భావోద్వేగ మేధస్సు, విలువలతో కూడిన జీవన విధానం అత్యంత అవసరమని స్పష్టం చేశారు.సత్యం, అహింస, శాంతియుత సహజీవనం వంటి సందేశాలను భారతీయ పురాతన ఋషి సంప్రదాయం ప్రపంచానికి అందించిందని (మిగతా 2వ పేజీలో)

## ఉపాధిహామీపై పోరుబాట



**మోదీ పాలనకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమానికి కాంగ్రెస్ పిలుపు**

**ఎంజీఎన్ఆర్ఈజీఏను బుల్డోజ్ చేశారని సోనియా గాంధీ ఆరోపణ**

**కొత్త చట్టంతో పేదల ఉపాధి హక్కుకు ముప్పు**

**11 ఏళ్లుగా ప్రజా వ్యతిరేక విధానాలే కొనసాగుతున్నాయన్న విమర్శ**

**మరోసారి మహా ఉద్యమానికి సిద్ధం**



## హైదరాబాద్, వరంగల్ నగరాల్లో డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఆరుగురు అరెస్టు

**కొత్త సంవత్సరం వస్తున్న నేపథ్యంలో తనిఖీలు చేపట్టిన పోలీసులు**

**330 గ్రాముల గంజాయి, 3 గ్రాముల కొకైన్, 11.5 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం**

## చలి పంజాకు విలవిల్లాడుతున్న తెలంగాణ



**రాష్ట్రంలో రికార్డు స్థాయిలో పడిపోయిన ఉష్ణోగ్రతలు**

**సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 4.5 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు**

**ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లోనూ 5 డిగ్రీల సమీపంలో ఉష్ణోగ్రతలు**

**ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల్లో చలి తీవ్రత అధికం**

**అనేక ప్రాంతాల్లో సింగిల్ డిజిట్‌కే పరిమితమైన ఉష్ణోగ్రత**

## ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లోకి బీఆర్ఎస్

**రేవంత్ ప్రభుత్వంపై పోరుకు సిద్ధం: కేటీఆర్**

**బహిరంగ సభలతో ప్రజా ఉద్యమానికి శ్రీకారం**


**కాంగ్రెస్,బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని ఆరోపణ**

**స్థానిక ఎన్నికల తర్వాత సభ్యత్వ నమోదు కార్యక్రమం**

**రైతు సమస్యలు, యూరియా కొరతపై ప్రభుత్వంపై విమర్శలు**



హైదరాబాద్: రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రారంభంలో పొందిన ప్రజా మద్దతు దశ ముగిసిందని, పాలనలో స్పష్టమైన వైఫల్యాలు బయటపడుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. ఈ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు త్వరలోనే ప్రజల్లోకి వెళ్లనున్నట్లు ఆయన వెల్లడించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో జరగనున్న పార్టీ కీలక సమావేశంలో బహిరంగ సభల నిర్వహణపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్‌ు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుకావడం లేదని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ మధ్య లోపాయికారీ అవగాహన ఉందని ఆరోపిస్తూ, రేవంత్‌రెడ్డి ఒక కాలు కాంగ్రెస్‌లో, మరో కాలు బీజేపీలో పెట్టుకున్నట్టుగా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఢిల్లీలోని తన నివాసాన్ని ఓ బీజేపీ ఎంపీ పునర్నిర్మించాడని, బీజేపీ నేతల కార్యక్రమాల్లో సీఎం పాల్గొనడంపై ప్రశ్నలు లేవనెత్తారు.పంచాయతీ ఎన్నికల ఫలితాల తర్వాత ప్రభుత్వం ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని, మున్సిపల్ ఎన్నికలకే మొగ్గు చూపే పరిస్థితి కనిపిస్తోందన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో మున్సిపాలిటీల విలీనం అశాస్త్రీయంగా జరిగిందని, జీహెచ్ఎంసీని విభజించాలన్న ఆలోచన ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంతో సాధించిన రాష్ట్రంలో ఇలాంటి ప్రయోగాలు ఫలించవని (మిగతా 2వ పేజీలో)



## మహా జంగిల్‌రాజ్‌ను అంతం చేస్తాం

**పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీదే విజయం: ప్రధాని మోదీ ధీమా**

**తృణమూల్ పాలనపై తీవ్ర విమర్శలు**

**బిహార్ ఫలితాలు బెంగాల్‌లోనూ పునరావృతం అవుతాయన్న అంచనా**

**డబుల్ ఇంజిన్ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని పిలుపు**

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, బంధుప్రీతి రాజకీయాలతో రాష్ట్రాన్ని అధోగతి పాలుచేసిందని ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విమర్శించారు. బెంగాల్‌లో ప్రస్తుతం మహా జంగిల్‌రాజ్ కొనసాగుతోందని, అరాచక పాలన ప్రజలను బాధిస్తోందని ఆరోపించారు. ఈ పరిస్థితికి త్వరలోనే ముగింపు పలుకుతామని, బెంగాల్‌లో బీజేపీ జెండా ఎగురవేయబోతున్నామని స్పష్టం చేశారు.నాడియా జిల్లా తాహెర్‌పూర్‌లో నిర్వహించిన 'పరివర్తన్ సంకల్ప సభ'లో కోల్‌కతా నుంచి వర్చువల్‌గా ప్రసంగించిన ప్రధాని, గతంలో బిహార్‌లో ఉన్న ఆటవిక రాజ్యమే ఇప్పుడు బెంగాల్‌లో కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిందని, అదే ఫలితం బెంగాల్‌లోనూ పునరావృతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. గంగా నది బిహార్ నుంచి బెంగాల్‌లోకి ప్రవహిస్తున్నట్టే, రాజకీయ మార్పు కూడా అక్కడికి చేరుతుందని చెప్పారు.రాష్ట్రం నిజంగా అభివృద్ధి చెందాలంటే తృణమూల్ కాంగ్రెస్ పాలనకు చెక్ పెట్టాలని ప్రధాని పిలుపునిచ్చారు. కట్ మనీ, కమీషన్ల సంస్కృతితో ప్రజలు విసిగిపోయారని, అవినీతి, బుజ్జగింపు రాజకీయాల వల్ల అభివృద్ధి నిలిచిపోయిందని ఆరోపించారు. "బతికి ఉండాలంటే బీజేపీ రావాలి" అన్న నినాదం బెంగాల్‌లో మార్మోగుతోందని మోదీ అన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.చొరబాటుదారుల అంశంపై కూడా ప్రధాని (మిగతా 2వ పేజీలో)

# జీహెచ్ఎంసి డీలిమిటేషన్‌లో మెట్టుగూడ డివిజన్‌కు తీవ్ర అన్యాయం: బిజెపి శ్రేణులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 20.... జిహెచ్ఎంసి ద్వారా నూతనంగా చేపట్టిన డిలిమిటేషన్ ప్రక్రియలో సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని డివిజన్ల విభజన అత్యంత అస్తవ్యస్తంగా జరిగిందని బిజెపి నాయకులు అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు.మెట్టుగూడ డివిజన్ విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొంటూ జిహెచ్ఎంసి కమిషనర్ కీ మెట్టుగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఆదర్శ్ కుమార్ ఆధ్వర్యం లో వినత పత్రాన్ని అందజేశారు.ఈ వినతి కార్యక్రమంలో బీజేపీ కన్వీనర్ కందాడి నాగేశ్వర్ రెడ్డి, మహంకాళి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి మెట్టు గూడ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ శారద మల్లేష్ ఉన్నారు.సికింద్రాబాద్ ప్రాంతంలో గతంలో ఉన్న 5 డివిజన్లను నూతనంగా 8 డివిజన్లుగా విభజించగా, వాటిలో 7 డివిజన్లలో జనాభా సుమారుగా 20,000 నుండి 25,000 వరకు మాత్రమే ఉండగా, మెట్టుగూడ డివిజన్‌లో మాత్రం సుమారుగా 45,000 నుండి 50,000కు పైగా జనాభాను చేర్చడం సముచితం కాదన్నారు. ఇది సమాన ప్రతినిధిత్వ సూత్రాలకు పూర్తిగా విరుద్ధం అన్నారు.డివిజన్ సరిహద్దులు పూర్తిగా గందరగోళంగా రూపొందించబడ్డాయని, ఒకవైపు న్యూ బోయిగూడ రైల్వే బ్రిడ్జి, సికింద్రాబాద్ ఆల్ఫా హోటల్, రతి ఫైల్, ఆర్ఆర్‌సి గ్రౌండ్స్ వరకు సరిహద్దులు చూపిస్తూ,ఇవన్నీ సనత్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోకి వస్తాయని పేర్కొన్నారు.మరొకవైపు లాలగూడ రైల్వే స్టేషన్, వెంటనే విద్యుత్ కార్యాలయం, లాలాపేట్ ఫ్లైఓవర్ వరకు అని సరిహద్దులు చూపించారని తెలిపారు. దీని వల్ల రైల్వే క్వార్టర్స్, లాలగూడ, ఆర్య నగర్ శాంతి నగర్, ప్రాంతాలు ఏ డివిజన్‌లోకి వస్తాయో ప్రజలకు తీవ్ర అయోమయం ఏర్పడుతోందన్నారు. మరోసారి సరిహద్దులు వివరిస్తూ లాలాపేట్ విద్యుత్ కార్యాలయం నుండి ఎన్ఐఎన్ క్వార్టర్స్, ఆ తర్వాత సీతాఫల్మండి ఫ్లైఓవర్ వరకు అని పేర్కొనడం వల్ల, ఒకే ప్రాంతం పలు డివిజన్లలోకి వెళ్తున్నట్లు అనిపించే పరిస్థితి ఏర్పడింది.మెట్టుగూడ డివిజన్ భౌగోళిక సరిహద్దుల పొడవు సుమారుగా 7 కిలోమీటర్లకు పైగా ఉండడం గమనార్హం. తార్నాక పెట్రోల్ బంక్ నుండి న్యూ బోయిగూడ వరకు విస్తరించడం వల్ల పరిపాలనాపరంగా అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు.సికింద్రాబాద్ నియోజకవర్గం లో నీ అతి పెద్ద డివిజన్ మెట్టు గూడ డివిజన్ 40 పోలింగ్ బూత్ లు, ఉంటే అతి తక్కువ పోలింగ్ బూత్ లు ఉన్న డివిజన్ నార్త్ లాలగూడ15




పోలింగ్ బూత్ లు,ఈ విధమైన అస్పష్టత కారణంగాప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో ఇబ్బందులు,ఎన్నికల సమయంలో ఓటర్లలో తీవ్ర గందరగోళం,పరిపాలనాపరమైన సమస్యలు తప్పనిసరిగా ఉత్పన్నమయ్యే అవకాశం ఉంది.అందువల్ల, మెట్టుగూడ డివిజన్‌ను నూతన డిలిమిటేషన్‌లో... జనాభా సమతుల్యతతో,భౌగోళిక సరిహద్దులు స్పష్టంగా ఉండేలా,డివిజన్ పొడవు రెండు లేదా మూడు కిలోమీటర్ల పరిధిలో ఉండేలా,ప్రజలకు, ప్రజాప్రతినిధులకు ఎలాంటి అయోమయం లేకుండా పునఃపరిశీలించి సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని సానుకూలంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని శారదామల్లేష్ బీజేపీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ మెట్టుగూడ డివిజన్ మహంకాళి జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి కోరారు.

# నేడు గుండ్రంపల్లిలో మహా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**దాస్ సేవా సమితి వారి సౌజన్యంతో చెన్నూరు నర్సింగరావు రూపకల్పనలో**

**మోటివేషన్,గైడెన్స్, వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి మహా సెమినార్!**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : గుండ్రంపల్లి పట్టణ కేంద్రంలో జె.ఎస్.కె గార్డెన్స్ లో దాస్ సేవా సమితి వారి సౌజన్యంతో కార్యక్రమ రూపకర్త రిటైర్డ్ జి హెచ్ ఎం చెన్నూరు నర్సింగరావు రూప కల్పనలో 2015-16 నుండి 2024-25 వరకు ఎస్ ఎస్ సి పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం నిర్వహించడం జరుగుతుంది, విద్యార్థులకు కావలసిన మోటివేషన్, గైడెన్స్, వారి ఆర్థిక వ్యవస్థ మెరుగుపరచడానికి కావలసిన సదుపాయాలు కల్పిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించడం బడు తుంది. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ సిహెచ్ కాశీం, ప్రొఫైసర్ రావుల కృష్ణ, ఎండి ఆర్.ఎన్ రెడ్డి, డాక్టర్ విహారి కృష్ణ స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ డైరెక్టర్, డాక్టర్ పి ఎస్ ఎస్ ఆర్ లక్ష్మి డైరెక్టర్ అకాడమిక్ స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ, ఇలా మరెందరో గొప్ప సంస్థ అధిపతులు, ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి చేసే ప్రొఫెసర్లు ఈ ఎస్ ఎస్ సి పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనానికి రాబోతున్నారని తెలిపారు. జి హెచ్ ఎం చెన్నూరు నర్సింగరావు ఈ కార్యక్రమంలో కళాబృందాలు, మోటివేషన్ స్పీకర్లు ఎంతో మంది వస్తున్నారని తెలిపారు ఈ గుండ్రంపల్లి విద్యార్థులే కాకుండా ఇరు ప్రాంతాల నుండి కూడా విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని తెలిపారు. కార్యక్ర మానికి హాజరై విజయవంతంచేసి, మీ ఉన్నత లక్ష్యాలను నెరవేర్చుకోవాలని తెలిపారు




## విద్య, పరిశోధన ఆవిష్కరణలో ఓయూ ఇంజనీరింగ్ కళాశాలకు జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 20: విద్య, పరిశోధన, ఆవిష్కరణల్లో ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు సాధించింది.విద్య, పరిశోధనలు, సాంకేతిక ఆవిష్కరణల్లో చేస్తున్న కృషికి గాను ప్రతిష్టాత్మక ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్స్ (ఐఈఈఈ) ఇండియా కౌన్సిల్ అవుట్ స్టాండింగ్ ఎమర్జింగ్ స్టూడెంట్ బ్రాంచ్ అవార్డ్- 2025 ఓయూ ఇంజినీరింగ్ కళాశాలను వరించింది. ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ కనపరిచిన అత్యుత్తమ ప్రదర్శన, నిరంతర సాంకేతిక కార్యక్రమాలు, విద్యార్థులను క్రియాశీలకంగా భాగస్వామ్యం చేసినందుకుగాను ఈ పురస్కారానికి ఓయూ ఇంజినీరింగ్ కళాశాల ఎంపికైంది. ఐఐటీ బెంగుళూరులో జరిగిన ఐఈఈఈ ఇండియా కౌన్సిల్ వార్షిక ఫ్లాగ్షిప్ కాన్ఫరెన్స్ 'ఐఈఈఈ ఇండికాన్ 2025' లో ఐఈఈఈ ఇండియా కౌన్సిల్ చైర్ ప్రొఫెసర్ ప్రేరణా గౌర్ చేతుల మీదుగా ఓయూ ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ కౌన్సిలర్ ప్రొఫెసర్ మల్లేశం, స్టూడెంట్ బ్రాంచ్ చైర్ (2024-2025) నితిన్ నరసింహ వద్ల ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మల్లేశం మాట్లాడుతూ ఓయూ అధ్యాపకుడిగా విద్యార్థులకు మార్గదర్శకుడిగా ఈ అవార్డు అందుకోవడం ప్రత్యేకమైన అనుభూతిని కలిగించిందని అన్నారు. ఓయూ ఇంజనీరింగ్ కళాశాలకు అవార్డు దక్కడం పట్ల ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, ఓఎస్డి ప్రొఫెసర్ జితేందర్ కుమార్ నాయక్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మంగు తదితరులు అభినందించారు.

# హైదరాబాద్ నగరాన్ని సైబర్ క్రైమ్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ అనేక చర్యలు: ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 20...ఈస్ట్ జోన్ సైబర్ సెల్ ఆధ్వర్యంలో తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ సౌజన్యంతో శనివారం రాత్రి కమ్యూనిటీ హాల్లో సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సీనియర్ సిటిజన్స్ కోసం సైబర్ క్రైమ్ నేరాలపై పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు అంశాలపై వివరించారు. విదేశాల నుంచి పార్సల్ వచ్చిందని ఎవరైనా ఫోన్ చేస్తే నమ్మవద్దని సూచించారు. నేడు అనేక చోట్ల డిజిటల్ పేరుతో అరెస్ట్ అని ఫ్రాడ్ చేస్తున్నారని వెల్లడించారు. ఇప్పటివరకు నగరంలో వివిధ సైబర్ నేరాలకు పాల్పడిన 350 మందిని అరెస్టు చేసినప్పుడు తెలిపారు. ట్రేడింగ్ పేరుతో స్కేమ్ లు, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ టెలిగ్రామ్ లలో వచ్చే యాడ్స్ ను నమ్మొద్దని సూచించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ సైబర్ క్రైమ్ పై వారి అనుభవాలను చెప్పారు. ఈజీ మనీ కోసం ఆశపడకుండా ఖాతాను కాలి చేసుకోవద్దని డీసీపీ హెచ్చరించారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఏపీకే ఫైల్స్ డిజిటల్ అరెస్ట్, వాట్సాప్ ను హ్యాక్ చేయడం వంటివి జరుగుతున్నాయని వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ సెల్ ఎస్సై మేఘన మాట్లాడుతూ గతంలో జరిగిన సైబర్ నేరాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో




తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.మోహన్ రావు, జనరల్ సెక్రెటరీ రామ్మోహన్ రెడ్డి, శ్రీలత, ఖలీల్, నారాయణరెడ్డి, నాగార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ జలంధర్ రెడ్డి, డాక్టర్ టివి రావు, హరికుమారి, డాక్టర్ లక్ష్మీనారాయణ, శివాజీ, నిరంజన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మేటిచందాపూర్ ఘటనపై బిఆర్ఎస్ కఠిన నిర్ణయం

**పార్టీ లైన్ క్రాస్ చేసిన నేతలపై సస్పెన్షన్‌కు కేటీఆర్ హర్షం**



మర్రిగూడ, వార్తమిర్రర్ : మర్రిగూడ మండలం, మేటి చందాపురం( ఇందుర్తి) గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవ హరించిన చెరుకు లింగం గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు ఐతగోని అశోక్ గౌడ్‌లను భారత రాష్ట్ర సమితి పార్టీ నుంచి సస్పెండ్ చేసిన విషయాన్ని, బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)కు మాజీ మంత్రి గుంటకంట్ల జగదీశ్వర్ రెడ్డి, మును గోడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, ఇంచార్జి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వివరించారు. ఈ సస్పెన్షన్ నిర్ణయాన్ని కేటీఆర్ హర్షించినట్లు వారు తెలిపారు. పార్టీకి నష్టం చేసే వారిపై, ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా స్పష్టం చేసినట్లు సమాచారం...

గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాల అనంతరం, బిఆర్ఎస్ పార్టీ తన క్రమశిక్షణ వైఖరిని మరింత కఠినంగా అమలు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. మేటిచందాపూర్ గ్రామ పంచాయతీ తొలి విడత ఎన్నికల్లో పార్టీ అధికారిక అభ్యర్థిగా ఏరుకొండ అబ్బయ్యను మునుగోడు నియోజకవర్గ పార్టీ ఇంచార్జి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రకటించారు. అయితే పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా, ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా వ్యవహరించారన్న ఆరోపణలు చెరుకు లింగం గౌడ్, ఐతగోని అశోక్ గౌడ్‌లపై వచ్చాయి. ఈ చర్యలే చివరకు అభ్యర్థి ఓటమికి దారితీశాయన్న భావన పార్టీ శ్రేణుల్లో బలంగా వ్యక్తమైంది. ఈ పరిణామాలు గ్రామస్థాయిలో తీవ్ర అసంతృప్తికి దారి తీసాయి. పార్టీ పరువు, క్రమశిక్షణకు భంగం కలిగిందని భావించిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఈ నెల 16న జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో పార్టీ నిర్ణయాలను బేఖాతరు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విస్తృతంగా చర్చించి, ఇరువురిని పార్టీ నుంచి బహిష్కరించాలంటూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గ్రామస్థాయి తీర్మానాన్ని నియోజకవర్గ ఇంచార్జి దృష్టికి తీసుకెళ్లిన అనంతరం, ఆయన ఈ వ్యవహారాన్ని పార్టీ క్రమశిక్షణ కోణంలో సమీక్షించారు. పార్టీ నియమాలు అందరికీ సమానమేనని, పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా వ్యవహరించడం తీవ్రమైన పార్టీ వ్యతిరేక చర్యగా భావిస్తామని ఆయన స్పష్టం చేశారు. పదవులు, హోదాలు ఏవైనా సరే, క్రమశిక్షణ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలో చెరుకు లింగం గౌడ్, ఐతగోని అశోక్ గౌడ్‌లను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ నిర్ణయం మేటిచందాపూర్ గ్రామ రాజకీయాలకే కాకుండా, మర్రిగూడ మండలం వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. భవిష్యత్ ఎన్నికల్లో పార్టీ క్రమశిక్షణే కీలక ఆయుధమన్న స్పష్టమైన సంకేతాన్ని బిఆర్ఎస్ ఈ చర్య ద్వారా పంపిందన్న విశ్లేషణ వినిపిస్తోంది. గ్రామస్థాయి ఎన్నికలైనా, పార్టీ క్రమశిక్షణ విషయంలో రాజీ లేని వైఖరికి ఇది ప్రతీకగా నిలిచిందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ కార్యక్రమంలో పోటీలో పాల్గొన్న సర్పంచ్ అభ్యర్థి ఏరుకొండ అబ్బయ్య, మాజీ ఎంపీటీసీ సరిత నాగేష్‌తో పాటు పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## మందోల్లగూడెం గ్రామ ఉప సర్పంచ్‌గా డా.సుర్కంటి శ్రీధర్ రెడ్డి ఎన్నిక



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబరు 20 : చౌటుప్పల్ మండలం మందోల్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని సింగరాయ చెరువు గ్రామం లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గా 1 వ వార్డు నుండి పోటీ చేసి 92 ఓట్ల బారీ మెజారిటీ తో విజయం సాధించిన సుర్కంటి శ్రీధర్ రెడ్డి కి ఉప సర్పంచ్ గా వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, యువకుడిని విద్యావంతుడిని డాక్టరేట్ పొందిన వ్యక్తి గా గ్రామ అభివృద్ధి లక్ష్యం తో ముందుకు వెళ్తాను అని చెప్పడం జరిగింది.బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన బీజేపీ పార్టీ నుండి సర్పంచ్ గా ఎన్నికైన తంగేళ్ల వెంకటేష్ తో సమన్వయం గా, మిగతా వార్డు సభ్యులను కలుపుకుని గ్రామ అభివృద్ధి లక్ష్యం గా పని చేస్తా అని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ, బీజేపీ పార్టీ కార్యకర్తలు పార్టీ కోసం పని చేసి నిరంతరం కష్ట పడి గెలుపు కోసం కృషి చేసి బారి మెజారిటీ తో గెలిపించిన ప్రతి కార్యకర్త కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.

## అధికార బలం ఓడిపోయంది ప్రజాబలం గెలిచింది


**::: బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్**




వార్త మిర్రర్ చౌటుప్పల్,ప్రతినిధి డిసెంబర్ 20 : ప్రజాబలం ముందు అధికార బలం అంగబలం ఓడిపోయింది అని మల్కాపురం బిఆర్ఎస్ పార్టీ నూతన సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ అధికారం ఉంది కదా అని విర్ర వీగుతున్న వారికి మల్కాపురం గ్రామ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు అని అన్నారు. జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అధికార పార్టీ నాయకులు ఎన్నో ఇబ్బందులు పెట్టిన, పోలీస్ బలగాలను రప్పించిన, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన, కనీసం ప్రచారం చేయడానికి వీలు లేకుండా చేసిన అధికార పార్టీ నాయకులకు మల్కాపురం గ్రామ ప్రజలు తగిన బుద్ధి చెప్పి నన్ను ఆశీర్వదించారు అని అన్నారు. రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, అప్పుడు ఎవర్ని కూడా వదిలిపెట్టమని ఇప్పటికైనా అధికార బలం ఉందని విర్రవీగకుండా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని చెప్పారు. మల్కాపురం నుండి మీ పతనం మొదలైందని రానున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో చౌటుప్పల్ మండలంలో బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని గిర్కటి నిరంజన్ గౌడ్ అన్నారు

# విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికే పరీక్షలు

**::: మండల విద్యాధికారి గురువారావు**





వార్త మిర్రర్ చౌటుప్పల్, ప్రతినిది డిసెంబర్ 20 : ఆధునిక గణిత శాస్త్ర ఆది గురువు అయిన శ్రీనివాస రామానుజం జయంతి పురస్కరించుకొని ప్రతి సంవత్సరం లాగానే నేషనల్ మ్యాథ్స్ జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం సందర్భంగా ట్రినిటీ విద్యాసంస్థలు విద్యార్థిని విద్యార్థినుల యొక్క ప్రతిభను వెలికితీయడానికై రామానుజన్ ఒలంపియాడ్ ఆప్టిట్యూడ్ టెస్ట్ 2025 విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం జరిగింది. పరీక్ష ప్రశ్నాపత్రాలను మండల విద్యాధికారి గురువారావు ఆవిష్కరించి పరీక్షలను పర్యవేక్షించారు. విద్యార్థులలోని సృజనాత్మకతను, సమయస్ఫూర్తిని, జ్ఞాపకశక్తిని, ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవటం ఈ ప్రశ్న పత్రాల వలన విద్యార్థులకు అవగాహన వస్తుందని 100 ప్రశ్నలు,100 మార్కులు ప్రశ్నాపత్రాలలో ఉండడం వలన విద్యార్థులు ముందు ముందు జరగబోవు పోటీ పరీక్షలకు ముందస్తు సంసిద్ధత కలుగుతుందని, ఆ పరీక్షల వలనే ఓఎంఆర్ షీట్ ఇవ్వడం ఈ పాఠశాలకే చెల్లిందని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కే వి బి కృష్ణారావు, డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, గణిత శాస్త్ర అధ్యాపకులు శివరాణి, శ్రీవాణి, రవీంద్ర, విజయ్ కుమార్, సౌజన్య, నీరజ, అవనిజ సామాన్య శాస్త్ర అధ్యాపకులు మాలిక్, రమేష్, శ్రీహరి, సంధ్యారాణి పోటీ పరీక్షల్లో పర్యవేక్షించారు. ఈ పోటీల ఫలితాలను శ్రీనివాస రామానుజన్ జయంతి రోజున డిసెంబర్ 22 వ తారీకున ప్రకటించి మేమంటోలను అందజేస్తారని ప్రకటించారు.

# ప్రైవేటు కంటి ఆసుపత్రులపై మెడికల్ కౌన్సిల్ బృందం ఆకస్మిక తనిఖీలు

### తనిఖీలో బయటపడ్డ నకిలీ కంటి వైద్యుల బాగోతం

### అర్హత లేకున్నా కంటి ఆపరేషన్లు




మిర్యాలగూడ డిసెంబర్ 20:- (వార్త మిర్రర్) : తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వైద్య బృందం ప్రైవేట్ కంటి ఆసుపత్రుల అక్రమాలపై కొరడా ఝుళిపించారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం ఆకస్మిక తనిఖీలు మిర్యాలగూడలో నకిలీ కంటి వైద్యుల బాగోతం బట్టబయలు.ఎంబీబీఎస్ మాత్రమే చదివి కంటి వైద్య నిపుణులుగా ప్రచారం చేసుకుంటున్న డాక్టర్ ఎం. భరత్ భూషన్ శ్రీ వెంకటేశ్వర కంటి ఆసుపత్రి, డాక్టర్ కె.వెంకటేశ్వర్లు షాలిని కంటి ఆసుపత్రి, విషయం తెలిసి పరారైన మరో నకిలీ వైద్యుడు, రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్ (ఆర్ఎంపి) మునీర్ ఫ్రెండ్స్ క్లినిక్ కంటి వైద్యులు లేకుండానే ఆపరేషన్లు నిర్వహిస్తున్న ఆప్టోమెట్రీ, ఆఫ్తాల్మాలజీ టెక్నీషియన్లపై కేసులు నమోదు చేయాలని సిఫార్సు హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో ఉండి టెక్నీషియన్ల ద్వారా ఆసుపత్రులు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీకుమార్, డాక్టర్ ప్రభుచైతన్య, డాక్టర్ అమర్, డాక్టర్ బషీర్, డాక్టర్ రామ శేషయ్యలకు నోటీసులు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ కె.మహేష్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ డి. లాలయ్య కుమార్ ఆదేశాల మేరకు మిషన్ మిర్యాలగూడ ఎగైనెస్ట్ క్వాకరీలో భాగంగా సభ్యులు డాక్టర్ వి.నరేష్ కుమార్, డాక్టర్ కె.రవికుమార్, డాక్టర్ జె.శ్రీకాంత్ వర్మ, విజిలెన్స్ అధికారి ఎం. రాకేష్‌ల బృందం మిర్యాలగూడ పట్టణంలోని పలు కంటి ఆసుపత్రులు, నకిలీ వైద్యులు, ఆర్ఎంపిలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో మొత్తం 8 కేంద్రాలను పరిశీలించగా, ఏ ఒక్క కంటి ఆసుపత్రిలో కూడా అర్హత గల కంటి వైద్య నిపుణులు లేకపోవడం గుర్తించి అధికారులు విస్తుపోయారు. డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ నుండి కంటి వైద్య నిపుణుల పేర్లతో అనుమతులు పొంది వాస్తవానికి అప్తాల్మాలజీ, ఆప్టోమెట్రీ టెక్నీషియన్లతోనే ఆసుపత్రులు నిర్వహిస్తూ, వైద్యులు లేకుండానే అర్హతకు మించి మందులు, పరీక్షలు సూచించడం, కొన్నిచోట్ల ఆపరేషన్లు కూడా నిర్వహించడం ద్వారా ప్రజలను మోసం చేస్తున్నట్లు తేలింది. అనుమతులు పొందిన కంటి వైద్యులు మాత్రం హైదరాబాద్, ఇతర నగరాల్లో ప్రాక్టీస్ చేస్తున్నట్లు గుర్తించారు.శ్రీ వెంకటేశ్వర కంటి ఆసుపత్రి షాలిని కంటి ఆసుపత్రుల్లో మరింత ఘోర పరిస్థితి ఎంబీబీఎస్ మాత్రమే చదివిన ఎం.భరత్ భూషన్, కె. వెంకటేశ్వర్లు తాము ఎంఎస్ (ఆఫ్తాల్మాలజీ) చేసినట్లు తప్పుడు వివరాలు ప్రదర్శించి, కంటి వైద్య నిపుణులుగా ప్రచారం చేసుకుంటూ, వారి స్థానంలో కేవలం టెక్నీషియన్లతోనే ఆసుపత్రులు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. అలాగే కోమల మెడికల్ అండ్ జనరల్ స్టోర్ నిర్వాహకుడు ఎ.కోటేశ్వర్ రావు ఎటువంటి అర్హతలు లేకుండానే తన ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌లో బెడ్లు ఏర్పాటు చేసి, ఇష్టానుసారంగా యాంటిబయోటిక్స్, స్టెరాయిడ్ ఇంజెక్షన్లు ఇస్తూ ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్నట్లు తేలిందన్నారు. మరో ఫ్రెండ్స్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకుడు మునీర్ తనిఖీ విషయం తెలిసి పరారైనట్లు గుర్తించారు. తనిఖీ నిర్వహించిన కేంద్రాలు శ్రీ వెంకటేశ్వర (ఎస్వీ) కంటి హాస్పిటల్ శ్రీ మహాలక్ష్మి కంటి హాస్పిటల్ అన్నపూర్ణ నేత్రాలయం, యశస్వి కంటి హాస్పిటల్, షాలిని ఐ క్లినిక్, రఫా విజన్ కేర్ సెంటర్, శివసాయి కంటి హాస్పిటల్ అర్హతకు మించి వైద్యం నిర్వహిస్తున్న టెక్నీషియన్లు నాగేష్, వాల్కె శ్రీను, నాగరాజు, శివ కోటేశ్వర్ రావు, వెంకటేష్, వికాస్ కుమార్, నకిలీ వైద్యుడు, ఆర్ఎంపి ఎ. కోటేశ్వర్ రావులపై ఎన్ఎంసి, టీఎంపిఆర్ చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు సభ్యులు తెలిపారు. అలాగే కంటి వైద్య నిపుణులు డాక్టర్ శ్రీకుమార్, డాక్టర్ ప్రభు చైతన్య, డాక్టర్ బషీర్, డాక్టర్ అమర్లకు కౌన్సిల్ నుండి నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. నకిలీ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎం.భరత్ భూషన్, డాక్టర్ కె.వెంకటేశ్వర్లులకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, మెడికల్ ఎథిక్స్ అండ్ మాల్‌ప్రాక్టీసెస్ కమిటీ ముందు విచారణ నిర్వహించి, సంతృప్తికర సమాధానం రాకపోతే అవసరమైతే వారి ఎంబీబీఎస్ డిగ్రీ లైసెన్సులను సస్పెండ్ చేస్తామని కంటి ఆసుపత్రుల అవకతవకలపై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి సిఫార్సు చేస్తామని టీజీఎంసీ పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మన్ డా వి. నరేష్ కుమార్ ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా నకిలీ వైద్యులపై నిరంతర తనిఖీలు కొనసాగుతాయని, అర్హతకు మించి వైద్యం చేయడం, ఇంజెక్షన్లు ఇవ్వడం, ఆపరేషన్లు నిర్వహించడం, లింగ నిర్ధారణ, అక్రమ గర్భస్రావాలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని సభ్యులు డాక్టర్ కె.రవికుమార్, డాక్టర్ జె. శ్రీకాంత్ స్పష్టం చేశారు. తనిఖీలకు సహకరించి పోలీసులతో రక్షణ కల్పించిన మిర్యాలగూడ డిఎస్పి కె. రాజశేఖర్ రాజు, పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



## గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయించాలి

### :: సాటా అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 20 : గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని సౌదీ అరేబియాలోని రియాద్ సాటా అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ ప్రజా భవన్ లో డిప్యూటీ సీఎం మరియు ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ను కలిసి గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి వచ్చే బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమమే సాటా ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.సౌదీ అరేబియాలోని తెలుగు సమాజ సంక్షేమం కోసం సాటా చేపట్టిన వివిధ సామాజిక సేవా కార్యక్రమాల గురించి డిప్యూటీ సీఎంకు ఆయన వివరించారు.సాటా నిరంతర కృషి మరియు సమాజ సేవకు చేసిన సహకారాన్ని అభినందిస్తూ, ఉప ముఖ్యమంత్రి శ్రీనివాస్ మచ్చను అభినందించి, సత్కరించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజావాణి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సీఎం ప్రజావాణి ద్వితీయ వార్షికోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని శ్రీనివాస్ మచ్చ అన్నారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,జూపల్లి కృష్ణారావు, తెలంగాణ ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్, ప్రజావాణి ఇంచార్జీ డాక్టర్ జి.చిన్నారెడ్డి, ప్రజాభవన్ స్టేట్ నోడల్ అధికారి డి. దివ్య ఐఏఎస్, అంబాసిడర్ డాక్టర్ బి.ఏం.వినోద్ కుమార్ ఐఎఫ్ఎస్(రిటైర్డ్), ఎన్నారై అడ్వైజరీ కమిటీ చైర్మన్ మంద భీంరెడ్డి, వైస్ ఛైర్మన్, ఎన్నారై అడ్వయిజరీ కమిటీ, గల్ఫ్ దేశాల నుండి వివిధ ప్రముఖులు పాల్గొన్నారు.




## మల్లన్నపేట శ్రీ మల్లికార్జున స్వామి హుండీ లెక్కింపు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 20 : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలోని శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయం (దొంగ మల్లన్న) షష్టి ఏడు వారాల జాతర సందర్భంగా శనివారం రోజున హుండీల ను విప్పి లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హుండీ ల ద్వారా మొత్తం రూ. 23,08,733/- నగదు ఆదాయం లభించినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అదేవిధంగా హుండీలలో మిశ్రమ బంగారం 7 గ్రాములు 500 మిల్లీ గ్రాములు, మిశ్రమ వెండి 550 గ్రాములు సమకూరిన ట్లు తెలిపారు. అలాగే వివిధ సేవా టికెట్ల విక్రయాల ద్వారా రూ. 7,08,720/- ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో జగిత్యాల డివిజన్ పరిశీలకులు రాజమొగిలి, ఫౌండర్ ట్రస్టీ కొండూరి శాంతయ్య, ఈఓ ముద్దం విక్రమ్, ఆలయ పూజారి రాజేందర్, గొల్లపెల్లి ఎస్ఐ ఎం. కృష్ణ సాగర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, దేవాదాయ శాఖ, శ్రీ లలితా సేవా ట్రస్ట్ సభ్యులు, తెలంగాణ గ్రామీణ బ్యాంకు లక్ష్మీపూర్ బ్రాంచ్ సిబ్బంది, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు. జాతర అత్యంత భక్తిశ్రద్ధలతో విజయవంతంగా కొనసాగయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# నూతనంగా ఎన్నికైన కందుకూరు మహేశ్వరం మండలాల సర్పంచ్‌లను ఘనంగా సత్కరించిన రాష్ట్ర బిజెపి అధినాయకత్వం

### రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి - కిషన్ రెడ్డి

### తెలంగాణలో రానున్నది బీజేపీ పార్టీ ప్రభుత్వమే - బిజెపి చీఫ్ ఎన్. రామచందర్ రావు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20 : తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మరియు మహేశ్వరం మండలాలలో ఘన విజయం సాధించినటువంటి భారతీయ జనతా పార్టీ సర్పంచ్ లను మరియు వారి యొక్క పాలకవర్గాన్ని శనివారం రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ మరియు జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు ఆధ్వర్యంలో నాంపల్లి లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్ లక్ష్యంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు అవుతున్నారని దానికి నిదర్శనమే ఇటీవల జరిగినటువంటి సర్పంచ్ ఎలక్షన్ లలో భారతీయ జనతా పార్టీకి విశేష ఆదరణ లభించిందని అన్నారు. రానున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో ప్రజలందరూ భారతీయ జనతా పార్టీని ఆదరించాలని నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు



ఎన్. రామచందర్ రావు మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్న కందుకూరు మండలంలో మెజారిటీ సర్పంచ్ స్థానాలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించారని తెలంగాణ రాష్ట్రంలో రానున్నది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, మండల అధ్యక్షులు అంజి రెడ్డి, యాదిష్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## తల్లోజు ఆచారిని ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానించిన బీజేపీ నాయకులు

కల్వకుర్తి, డిసెంబర్ 20 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలంలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన కుర్మిద్ద గ్రామ బీజేపీ సర్పంచ్ కృష్ణా రెడ్డి, వార్డు సభ్యులు కలిసి ఈ నెల 22న జరగనున్న ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరుకావాల్సిందిగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తల్లోజు ఆచారి సర్పంచ్ కృష్ణా రెడ్డి, వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణ గౌడ్, సురేంద్ర గౌడ్, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 1 కోటి 25 లక్షలతో టాకా రోడ్డు వెడల్పు పనులు కాలినడకన సందర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ డిసెంబర్ 20:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన రహదారి ఐన టాకా రోడ్డు చిన్నదిగా ఉండడంతో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పట్టణ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా 1 కోటి 25 లక్షలతో టాకా రోడ్డు వెడల్పు పనులకు మంజూరు చేయించారు. శనివారం పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులతో కలిసి కాలినడకన వెళ్లి రోడ్డు సందర్శించి స్థానిక ప్రజలు, చిరువ్యాపారులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొద్దిరోజుల క్రితం మిర్యాలగూడ పట్టణంలోనీ 74 కోట్లతో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ సహకారంతో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి శంకుస్థాపన చేస్తారన్నారు. అందులో భాగంగా 1 కోటి 25 లక్షలతో టాకా రోడ్డు వెడల్పు పనులకు మంజూరు చేశారన్నారు. నామ్స్ ప్రకారం అతిత్వరలో మార్కింగ్ చేసి పనులు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్రెడ్డి , చిలుకూరి బాలు, పొదిల శ్రీనివాస్, పొదిల వెంకన్న, బలుగూరి శ్రీనివాస్, లక్ష్మణ్ ఇతర కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుండి సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం

### ::: ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి




కల్వకుర్తి డిసెంబర్ 20 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం మరియు పరిసర ప్రాంత ప్రజలకొరకై. నేటి నుండి ప్రారంభం కానున్న సుంకిరెడ్డి మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్నీ అందరూ సద్వినియోగం చేసుకోగలరని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలియజేశారు. స్థలం మాడుగుల పట్టణ కేంద్రం శ్రీ వాసవి ఫంక్షన్ హాల్ (ఆమనగల్ రోడ్డు)ఈ నెల డిసెంబర్ 21ఆదివారం నుండి 29 సోమవారం వరకు ప్రతి రోజు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు కొనసాగుతుందని నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు.ఉచిత కంటి పరీక్షలతో పాటు ఉచితంగా కంటి శుక్లాల (క్యాటరాక్ట్) ఆపరేషన్లు చేయబడును.ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిమాడుగుల మండల కేంద్రంలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉచిత కంటి వైద్య శిభిరం సేవలను మండల ప్రజలతో పాటు,పరిసర ప్రాంతాల ప్రజలందరూ కూడా సద్వినియోగ0 చేసుకోగలరని కోరారు.

## నేతి కార్ సాయినాథ్ దీప ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 20... లాలాపేట్ ప్రధాన రోడ్డులో నేతి కార్ సాయినాథ్... దీప, కన్నె స్వామి శివ సాయి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని స్వామియే శరణమయ్యప్ప అంటూ భజనలు పాల్గొని స్వామి సేవలో తరించారు. ఈ సందర్భంగా గురు స్వాములు సదా గురుస్వామి, సుధాకర్ గురుస్వామి, సురేష్ సౌజన్యంతో అంగరంగ వైభవంగా పూజ నిర్వహించారు.

# శ్రీ అభయ ఆంజనేయస్వామి కమిటీ ఆధ్వర్యంలో త్రినేత్ర ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వాముల అన్నదాన కార్యక్రమం

## అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన వనస్థలిపురం ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్

ఎల్బీనగర్ 20 డిసెంబర్ : సాహెబ్ నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి టెంపుల్ సొసైటీ ఆధ్వర్యంలో సాహెబ్ నగర్ త్రినేత్ర ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన వితరణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. టెంపుల్ కమిటీ చైర్మన్ కొత్త శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా 41 రోజుల పాటు నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాముల అన్న వితరణ కార్యక్రమంలో ప్రతిరోజు 300 మంది అయ్యప్ప స్వాములు హాజరై అయ్యప్ప స్వామి ప్రసాదాన్ని స్వీకరిస్తారని నిర్వాహకులు కొత్త శ్రీధర్ గౌడ్ గురు స్వామి తెలిపారు. 25 వ రోజు శనివారం వనస్థలిపురం ఇన్స్పెక్టర్ తోట మహేష్ గౌడ్ హాజరై అయ్యప్ప స్వాముల అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొని స్వాములకు స్వయంగా తన చేతుల మీదుగా వడ్డించి తన భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప సన్నిధానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్ ని గురుస్వాములు కొత్త శ్రీధర్ గౌడ్, బద్దుల మల్లేష్ యాదవ్, గడ్డం దాసు గౌడ్ చెరుకు జగన్ గౌడ్ లు శాలువాతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి ఎం.సురేష్ గౌడ్, గురు స్వాములు గడ్డం దాసు గౌడ్, బద్దుల మల్లేష్ యాదవ్, కారింగుల దేవేందర్ గౌడ్, అంజి, స్వాములు నీలా రాజ శేఖర్ గౌడ్, చెరుకు జగన్ గౌడ్, చందు గౌడ్, సైదులు, శివ ,వర్షిత్ గౌడ్ , చారి, చందు, నీళ్ల రవి గౌడ్, బాలరాజు, భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## సెమి క్రిస్మస్ సెలబ్రేషన్స్ వేడుకలో పాల్గొన్న బాలింగ్ గౌతమ్ గౌడ్

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :హాఫీజ్ పేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ క్రిస్మస్ పండుగ సందర్భంగా సాయి నగర్ డబుల్ బెడ్ రూమ్ అసోసియేషన్ వారి గృహ సముదాయంలో నిర్వహించిన గ్రాండ్ సెమి క్రిస్మస్ సెలబ్రేషన్స్ లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ సందర్భంగా ప్రజలందరికీ శాంతి, సౌఖ్యం, ఆనందం కలగాలని కోరారు. ఈ క్రిస్మస్ పండుగ క్రైస్తవ సోదర సోదరీమణులకు యేసు క్రీస్తు వారు ఆనందాన్ని, ప్రేమ తో పాటు ఆయన ఆశీర్వాదాలు ఇవ్వాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపి కేకు కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు సుదేశ్ కుమార్, పాస్టర్ రమేష్, సీ ఐ శ్యామల వెంకటేష్ డబుల్ బెడ్ రూమ్స్ అసోసియేషన్ సభ్యులుశ్యామ్, సాగర్ , శ్రావణ్, మోజెస్, దేవరాజు , హనుమంత్, రాజు, నర్సింలు, చంద్ర, సిగయ, కుర్మయ్య,మహిళలు, డబుల్ బెడ్ రూమ్ అసోసియేషన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ, ఎఫ్ టి ఎల్ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు

## ఆర్ కే పురం చెరువు పరిధిలో హైడ్రా కూల్చివేతలు

వార్త మిర్రర్, మల్కాజిగిరి : : మల్కాజిగిరి మండల పరిధిలో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమంగా నిర్మాణాలు చేపడితే సహించేది లేదని మల్కాజిగిరి మండల గిర్దావర్ పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.మండల పరిధిలో ని ఆర్కే పురం చెరువు సమీపంలోని సర్వే నంబర్ 243లో గల సుమారు 700 గజాల స్థలాన్ని ఒక వ్యక్తి ఆక్రమించి, రేకులతో బౌండరీ నిర్మిస్తున్నట్లు స్థానికులు విక్రమ్, శ్రీరామ్,గోవర్ధన్, ముఖేష్, అంటోని, లక్ష్మణ్, రాజేష్ గౌడ్ లు తహసీల్దార్ కి ఫిర్యాదు చేశారు. స్పందించిన మల్కాజిగిరి తాహసిల్దార్ సీతారాం వెంటనే కార్యాలయ సిబ్బంది ని పంపి, హైడ్రా సిబ్బంది తో కలిసి చెరువు శిఖం భూమిలో నిబంధనలకు విరుద్ధంగా వేసిన రేకుల బౌండరీలను హైడ్రా సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా గిర్దావర్ పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. చెరువుల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం కఠినంగా ఉందని, ఎవరైనా ఆక్రమణలకు పాల్పడితే అధికారులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలకు సూచించారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు ఈ ప్రభుత్వ, ఎఫ్ టి ఎల్ భూములను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది మరియు హైడ్రా సిబ్బంది పాల్గొన్నారు.





## జి హెచ్ ఎం సి ఎస్ ఎఫ్ ఎ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :శనివారంరోజు జి హెచ్ఎంసి ఎస్ఎఫ్ఎ అసోసియేషన్ చందానగర్ లో సర్వ సభ్య సమావేశంను నిర్వహించారు. పారిశుధ్య పనుల నిర్వహణ, పలు సమస్యలపై చర్చించారు. చలి విపరీతంగా పెరిగిన నగర పరిశుభ్రత కోసం ఉదయమే లేచి అంకిత భావంతో వృత్తిలో భాగంగా పని చేస్తున్న కార్మికుల సేవలను అభినందించారు. అసోసియేషన్ చందానగర్ శాఖ అధ్యక్షులు సయ్యద్అజారుద్దీన్, గురు చరణ్, ఆంజనేయులు, సంతోష్ ,శ్యామ్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు



## శబరిమలకు పయనమైన అయ్యప్ప భక్తులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 20....బిజెపి జిల్లాకార్యదర్శి మల్లికంటి వీరన్న, మల్లికంటి మణికంఠ 41 రోజుల పాటు అయ్యప్ప దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దీక్ష విరమణ కోసం శబరిమల యాత్రకు సిద్ధమయ్యారు. అంతకంటే ముందు శనివారం అయ్యప్ప స్వామి గుడిలో ఇరుముడి కట్టుకొని ప్రత్యేక పూజలు చేశారు కుటుంబ సభ్యులు వారిని సాదరంగా శబరిమల యాత్రకు సాగనంపారు. వారితో పాటు రజక సెల్ కన్వీనర్ కొన్ని సంపత్, మణికంఠ, చరణ్ రాజ్, సాయి, రాజేష్, ఫణి, మల్లికంటి మహేష్, కేదార్ అశోక్, ప్రేమ్ ధీరజ్ , ప్రణీత్ సాయి, నితిన్ కార్తీక్, టిఫిన్ సెంటర్ సాయి, వరలక్ష్మి, రమాదేవి, సుష్మా రెడ్డి, స్వప్న తదితరులున్నారు.



## ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఆహ్వానం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20 : మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెల్లగూడ శ్రీ మత్స్య వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ముక్కోటి ఏకాదశి మహోత్సవానికి హాజరుకావాలని కోరుతూ, ఆలయ నిర్వాహకులు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో శ్రీనివాస్ రెడ్డి, మాజీ ధర్మకర్తలు మాదరి రమేష్, పోరెడ్డి జంగా రెడ్డి, జ్ఞానేశ్వర్ చారి తదితరులు ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆలయంలో భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న కార్యక్రమాలను వారు ఎమ్మెల్యే కి వివరించగా, సబితా ఇంద్రారెడ్డి ముక్కోటి ఏకాదశి వేడుకలు విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు.

## గ్రామ సర్పంచ్ గా విద్యావంతురాలని ఎన్నుకున్న తాజ్ పూర్ గ్రామ ప్రజలకు ధన్యవాదాలు

### ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం ర్యాకల సంతోషా- శ్రీనివాస్ సాధ్యం - బాత్క అశోక్ యాదవ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తాజ్ పూర్ గ్రామ ప్రజలు స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో విద్యావంతురాలు ర్యాకల సంతోష- శ్రీనివాస్ ని సర్పంచిగా ఎన్నుకున్న తాజ్ పూర్ గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు, ఆర్.ఎస్.కె ఫౌండేషన్ సభ్యులు బాత్క అశోక్ యాదవ్, ఆర్.ఎస్.కె ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అధికారంలో లేనప్పుడే గ్రామానికి ఎంతో సేవ చేశారని, గ్రామం అంటే అతను ప్రాణంగా ప్రేమిస్తాడని, ఒకవైపు గ్రామ అభివృద్ధికి, మరొకవైపు సామాజిక సేవతో గ్రామాన్ని రెండు కండ్లలాగా చూసుకున్నాడని తెలిపారు, పాఠశాలల అభివృద్ధి, ఆలయాల అభివృద్ధి, గ్రామ నిరుపేదలను కంటికి రెప్పలా కాపాడుకున్నాడని తెలిపారు, అలాంటి గొప్ప నాయకుడికి గ్రామ సర్పంచ్ గా ఆ కుటుంబానికి అవకాశం ఇచ్చినప్పుడు ఈ గ్రామం ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తారని తెలిపారు బాత్క అశోక్ యాదవ్

# కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20 : మహేశ్వరం నియోజకవర్గంలోని లికందుకూరు మండలం లేమూరు గ్రామ సర్పంచ్ మేఘనాథ్ రెడ్డి ఫోర్త్ సిటీలో విజయం సాధించిన మీరా?న్పేట్ సర్పంచ్ ఆలూరి నరేష్ బేగరాకంచ సర్పంచ్ వెంకటేష్ నేదునూరు సర్పంచ్ స్వాతి రామకృష్ణ రెడ్డి, పెద్దమ్మ తండా సర్పంచ్ మంగ్లీ లచ్చా నాయక్, మహేశ్వరం మండలం గట్టుపల్లి సర్పంచ్ శంకరయ్య తో పాటు సంబంధిత గ్రామాల ఉపసర్పంచులు,వార్డు సభ్యులు శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మిమ్మల్ని నమ్మి గెలిపించిన ప్రజల ఆశలను నెరవేర్చేలా పనిచేయాలని సూచించారు. ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటూ, నిరంతరం గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు మీరు గెలిస్తే నిధులు ఎట్లా వస్తాయో చూస్తాం అని అన్నవారు మీకు రావలసిన నిధులు గ్రామపంచాయతీ కీ కచ్చితంగా వస్తాయని అదనపు నిధులతో గ్రామాలను అభివృద్ధి చేసే బాధ్యత నాది అని తెలిపారు కేవలం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు మాత్రమే ఉంటుందని ఆ తర్వాత కేసిఆర్ ప్రభుత్వం రాబోతుందని ఆమె తెలిపారు ఈ నెల 24వ తేదీన ఇబ్రహీంపట్నంలో నిర్వహించనున్న సర్పంచుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్



వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్నారని, అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, పిఎసిఎస్ చైర్మన్ శేఖర్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్‌ను కలిసి ప్రసాదం అందజేసిన సీనియర్ నాయకుడు తిరుమలేష్

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి వర్యులు, సిరిసిల్ల శాసనసభ్యుడు తారకరామారావును శనివారం నంది నగర్ లో వారి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకర్గ సీనియర్ నాయకుడు గుర్ల తిరుమలేష్ మర్యాదపూర్వకంగా కలిసి శబరిమల అయ్యప్ప ప్రసాదం అందజేశారు.

# ప్రైవేటు కంటి ఆసుపత్రులపై మెడికల్ కౌన్సిల్ బృందం ఆకస్మిక తనిఖీలు

### తనిఖీలో బయటపడ్డ నకిలీ కంటి వైద్యుల బాగోతం

### అర్హత లేకున్నా కంటి ఆపరేషన్లు




మిర్యాలగూడ డిసెంబర్ 20:- (వార్త మిర్రర్) : తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వైద్య బృందం ప్రైవేట్ కంటి ఆసుపత్రుల అక్రమాలపై కొరడా ఝుళిపించారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం ఆకస్మిక తనిఖీలు మిర్యాలగూడలో నకిలీ కంటి వైద్యుల బాగోతం బట్టబయలు.ఎంబీబీఎస్ మాత్రమే చదివి కంటి వైద్య నిపుణులుగా ప్రచారం చేసుకుంటున్న డాక్టర్ ఎం. భరత్ భూషన్ శ్రీ వెంకటేశ్వర కంటి ఆసుపత్రి, డాక్టర్ కె.వెంకటేశ్వర్లు షాలిని కంటి ఆసుపత్రి, విషయం తెలిసి పరారైన మరో నకిలీ వైద్యుడు, రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్ (ఆర్ఎంపి) మునీర్ ఫ్రెండ్స్ క్లినిక్ కంటి వైద్యులు లేకుండానే ఆపరేషన్లు నిర్వహిస్తున్న ఆప్టోమెట్రీ, ఆఫ్తాల్మాలజీ టెక్నీషియన్లపై కేసులు నమోదు చేయాలని సిఫార్సు హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో ఉండి టెక్నీషియన్ల ద్వారా ఆసుపత్రులు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీకుమార్, డాక్టర్ ప్రభుచైతన్య, డాక్టర్ అమర్, డాక్టర్ బషీర్, డాక్టర్ రామ శేషయ్యలకు నోటీసులు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ కె.మహేష్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ డి. లాలయ్య కుమార్ ఆదేశాల మేరకు మిషన్ మిర్యాలగూడ ఎగ్జైనెస్ట్ క్వాకరీలో భాగంగా సభ్యులు డాక్టర్ వి.నరేష్ కుమార్, డాక్టర్ కె.రవికుమార్, డాక్టర్ జె.శ్రీకాంత్ వర్మ, విజిలెన్స్ అధికారి ఎం. రాకేష్‌ల బృందం మిర్యాలగూడ పట్టణంలోని పలు కంటి ఆసుపత్రులు, నకిలీ వైద్యులు, ఆర్ఎంపిలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో మొత్తం 8 కేంద్రాలను పరిశీలించగా, ఏ ఒక్క కంటి ఆసుపత్రిలో కూడా అర్హత గల కంటి వైద్య నిపుణులు లేకపోవడం గుర్తించి అధికారులు విస్తుపోయారు. డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ నుండి కంటి వైద్య నిపుణుల పేర్లతో అనుమతులు పొంది వాస్తవానికి అప్తాల్మాలజీ, ఆప్టోమెట్రీ టెక్నీషియన్లతోనే ఆసుపత్రులు నిర్వహిస్తూ, వైద్యులు లేకుండానే అర్హతకు మించి మందులు, పరీక్షలు సూచించడం, కొన్నిచోట్ల ఆపరేషన్లు కూడా నిర్వహించడం ద్వారా ప్రజలను మోసం చేస్తున్నట్లు తేలింది. అనుమతులు పొందిన కంటి వైద్యులు మాత్రం హైదరాబాద్, ఇతర నగరాల్లో ప్రాక్టీస్ చేస్తున్నట్లు గుర్తించారు.శ్రీ వెంకటేశ్వర కంటి ఆసుపత్రి షాలిని కంటి ఆసుపత్రుల్లో మరింత ఘోర పరిస్థితి ఎంబీబీఎస్ మాత్రమే చదివిన ఎం.భరత్ భూషన్, కె. వెంకటేశ్వర్లు తాము ఎంఎస్ (ఆఫ్తాల్మాలజీ) చేసినట్లు తప్పుడు వివరాలు ప్రదర్శించి, కంటి వైద్య నిపుణులుగా ప్రచారం చేసుకుంటూ, వారి స్థానంలో కేవలం టెక్నీషియన్లతోనే ఆసుపత్రులు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. అలాగే కోమల మెడికల్ అండ్ జనరల్ స్టోర్ నిర్వాహకుడు ఎ.కోటేశ్వర్ రావు ఎటువంటి అర్హతలు లేకుండానే తన ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌లో బెడ్లు ఏర్పాటు చేసి, ఇష్టానుసారంగా యాంటిబయోటిక్స్, స్టెరాయిడ్ ఇంజెక్షన్లు ఇస్తూ ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్నట్లు తేలిందన్నారు. మరో ఫ్రెండ్స్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకుడు మునీర్ తనిఖీ విషయం తెలిసి పరారైనట్లు గుర్తించారు. తనిఖీ నిర్వహించిన కేంద్రాలు శ్రీ వెంకటేశ్వర (ఎస్వీ) కంటి హాస్పిటల్ శ్రీ మహాలక్ష్మి కంటి హాస్పిటల్ అన్నపూర్ణ నేత్రాలయం, యశస్వి కంటి హాస్పిటల్, షాలిని ఐ క్లినిక్, రఫా విజన్ కేర్ సెంటర్, శివసాయి కంటి హాస్పిటల్ అర్హతకు మించి వైద్యం నిర్వహిస్తున్న టెక్నీషియన్లు నాగేష్, వాల్కె శ్రీను, నాగరాజు, శివ కోటేశ్వర్ రావు, వెంకటేష్, వికాస్ కుమార్, నకిలీ వైద్యుడు, ఆర్ఎంపి ఎ. కోటేశ్వర్ రావులపై ఎన్ఎంసి, టీఎంపిఆర్ చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు సభ్యులు తెలిపారు. అలాగే కంటి వైద్య నిపుణులు డాక్టర్ శ్రీకుమార్, డాక్టర్ ప్రభు చైతన్య, డాక్టర్ బషీర్, డాక్టర్ అమర్లకు కౌన్సిల్ నుండి నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. నకిలీ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎం.భరత్ భూషన్, డాక్టర్ కె.వెంకటేశ్వర్లులకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, మెడికల్ ఎథిక్స్ అండ్ మాల్‌ప్రాక్టీసెస్ కమిటీ ముందు విచారణ నిర్వహించి, సంతృప్తికర సమాధానం రాకపోతే అవసరమైతే వారి ఎంబీబీఎస్ డిగ్రీ లైసెన్సులను సస్పెండ్ చేస్తామని కంటి ఆసుపత్రుల అవకతవకలపై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి సిఫార్సు చేస్తామని టీజీఎంసీ పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మన్ డా వి. నరేష్ కుమార్ ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా నకిలీ వైద్యులపై నిరంతర తనిఖీలు కొనసాగుతాయని, అర్హతకు మించి వైద్యం చేయడం, ఇంజెక్షన్లు ఇవ్వడం, ఆపరేషన్లు నిర్వహించడం, లింగ నిర్ధారణ, అక్రమ గర్భస్రావాలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని సభ్యులు డాక్టర్ కె.రవికుమార్, డాక్టర్ జె. శ్రీకాంత్ స్పష్టం చేశారు. తనిఖీలకు సహకరించి పోలీసులతో రక్షణ కల్పించిన మిర్యాలగూడ డిఎస్పి కె. రాజశేఖర్ రాజు, పోలిస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



## గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయించాలి

### :: సాటా అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 20 : గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని సౌదీ అరేబియాలోని రియాద్ సాటా అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ ప్రజా భవన్ లో డిప్యూటీ సీఎం మరియు ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ను కలిసి గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి వచ్చే బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమమే సాటా ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.సౌదీ అరేబియాలోని తెలుగు సమాజ సంక్షేమం కోసం సాటా చేపట్టిన వివిధ సామాజిక సేవా కార్యక్రమాల గురించి డిప్యూటీ సీఎంకు ఆయన వివరించారు.సాటా నిరంతర కృషి మరియు సమాజ సేవకు చేసిన సహకారాన్ని అభినందిస్తూ, ఉప ముఖ్యమంత్రి శ్రీనివాస్ మచ్చను అభినందించి, సత్కరించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజావాణి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సీఎం ప్రజావాణి ద్వితీయ వార్షికోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని శ్రీనివాస్ మచ్చ అన్నారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,జూపల్లి కృష్ణారావు, తెలంగాణ ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్, ప్రజావాణి ఇంచార్జీ డాక్టర్ జి.చిన్నారెడ్డి, ప్రజాభవన్ స్టేట్ నోడల్ అధికారి డి. దివ్య ఐఏఎస్, అంబాసిడర్ డాక్టర్ బి.ఎం.వినోద్ కుమార్ ఐఎఫ్ఎస్(రిటైర్డ్), ఎన్నారై అడ్వైజరీ కమిటీ చైర్మన్ మంద భీంరెడ్డి, వైస్ ఛైర్మన్, ఎన్నారై అడ్వయిజరీ కమిటీ, గల్ఫ్ దేశాల నుండి వివిధ ప్రముఖులు పాల్గొన్నారు.



## మల్లన్నపేట శ్రీ మల్లికార్జున స్వామి హుండీ లెక్కింపు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 20 : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలోని శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయం (దొంగ మల్లన్న) షష్టి ఏడు వారాల జాతర సందర్భంగా శనివారం రోజున హుండీల ను విప్పి లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హుండీ ల ద్వారా మొత్తం రూ. 23,08,733/- నగదు ఆదాయం లభించినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అదేవిధంగా హుండీలలో మిశ్రమ బంగారం 7 గ్రాములు 500 మిల్లీ గ్రాములు, మిశ్రమ వెండి 550 గ్రాములు సమకూరిన ట్లు తెలిపారు. అలాగే వివిధ సేవా టికెట్ల విక్రయాల ద్వారా రూ. 7,08,720/- ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో జగిత్యాల డివిజన్ పరిశీలకులు రాజమొగిలి, ఫౌండర్ ట్రస్టీ కొండూరి శాంతయ్య, ఈఓ ముద్దం విక్రమ్, ఆలయ పూజారి రాజేందర్, గొల్లపెల్లి ఎస్ఐ ఎం. కృష్ణ సాగర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, దేవాదాయ శాఖ, శ్రీ లలితా సేవా ట్రస్ట్ సభ్యులు, తెలంగాణ గ్రామీణ బ్యాంకు లక్ష్మీపూర్ బ్రాంచ్ సిబ్బంది, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు. జాతర అత్యంత భక్తిశ్రద్ధలతో విజయవంతంగా కొనసాగయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## నూతనంగా ఎన్నికైన కందుకూరు మహేశ్వరం మండలాల సర్పంచ్‌లను

# ఘనంగా సత్కరించిన రాష్ట్ర బిజెపి అధినాయకత్వం

### రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి - కిషన్ రెడ్డి

### తెలంగాణలో రానున్నది బీజేపీ పార్టీ ప్రభుత్వమే - బిజెపి చీఫ్ ఎన్. రామచందర్ రావు



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20 : తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మరియు మహేశ్వరం మండలాలలో ఘన విజయం సాధించినటువంటి భారతీయ జనతా పార్టీ సర్పంచ్ లను మరియు వారి యొక్క పాలకవర్గాన్ని శనివారం రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ మరియు జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు ఆధ్వర్యంలో నాంపల్లి లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్ లక్ష్యంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు అవుతున్నారని దానికి నిదర్శనమే ఇటీవల జరిగినటువంటి సర్పంచ్ ఎలక్షన్ లలో భారతీయ జనతా పార్టీకి విశేష ఆదరణ లభించిందని అన్నారు. రానున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో ప్రజలందరూ భారతీయ జనతా పార్టీని ఆదరించాలని నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్న కందుకూరు మండలంలో మెజారిటీ సర్పంచ్ స్థానాలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించారని తెలంగాణ రాష్ట్రంలో రానున్నది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కదారి జంగయ్య యాదవ్, మండల అధ్యక్షులు అంజి రెడ్డి, యాదిష్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## తల్లోజు ఆచారిని ప్రమాణ స్వీకారోత్సవానికి

# ఆహ్వానించిన బీజేపీ నాయకులు

కల్వకుర్తి, డిసెంబర్ 20 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలంలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన కుర్మిద్ద గ్రామ బీజేపీ సర్పంచ్ కృష్ణా రెడ్డి, వార్డు సభ్యులు కలిసి ఈ నెల 22న జరగనున్న ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరుకావాల్సిందిగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తల్లోజు ఆచారి సర్పంచ్ కృష్ణా రెడ్డి, వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణ గౌడ్, సురేంద్ర గౌడ్, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 1 కోటి 25 లక్షలతో టాకా రోడ్డు వెడల్పు పనులు

### కాలినడకన సందర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ డిసెంబర్ 20:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన రహదారి ఐన టాకా రోడ్డు చిన్నదిగా ఉండడంతో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పట్టణ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా 1 కోటి 25 లక్షలతో టాకా రోడ్డు వెడల్పు పనులకు మంజూరు చేయించారు. శనివారం పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులతో కలిసి కాలినడకన వెళ్లి రోడ్డు సందర్శించి స్థానిక ప్రజలు, చిరువ్యాపారులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొద్దిరోజుల క్రితం మిర్యాలగూడ పట్టణంలోనీ 74 కోట్లతో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ సహకారంతో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి శంకుస్థాపన చేస్తారన్నారు. అందులో భాగంగా 1 కోటి 25 లక్షలతో టాకా రోడ్డు వెడల్పు పనులకు మంజూరు చేశారన్నారు. నామ్స్ ప్రకారం అతిత్వరలో మార్కింగ్ చేసి పనులు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్రెడ్డి , చిలుకూరి బాలు, పొదిల శ్రీనివాస్, పొదిల వెంకన్న, బలుగూరి శ్రీనివాస్, లక్ష్మణ్ ఇతర కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుండి సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం

### ::: ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి




కల్వకుర్తి డిసెంబర్ 20 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం మరియు పరిసర ప్రాంత ప్రజలకొరకై. నేటి నుండి ప్రారంభం కానున్న సుంకిరెడ్డి మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్నీ అందరూ సద్వినియోగం చేసుకోగలరని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలియజేశారు. స్థలం మాడుగుల పట్టణ కేంద్రం శ్రీ వాసవి ఫంక్షన్ హాల్ (ఆమనగల్ రోడ్డు)ఈ నెల డిసెంబర్ 21ఆదివారం నుండి 29 సోమవారం వరకు ప్రతి రోజు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు కొనసాగుతుందని నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు.ఉచిత కంటి పరీక్షలతో పాటు ఉచితంగా కంటి శుక్లాల (క్యాటరాక్ట్) ఆపరేషన్లు చేయబడును.ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిమాడుగుల మండల కేంద్రంలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉచిత కంటి వైద్య శిభిరం సేవలను మండల ప్రజలతో పాటు,పరిసర ప్రాంతాల ప్రజలందరూ కూడా సద్వినియోగ0 చేసుకోగలరని కోరారు.

## నేతి కార్ సాయినాథ్ దీప ఆధ్వర్యంలో

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 20... లాలాపేట్ ప్రధాన రోడ్డులో నేతి కార్ సాయినాథ్... దీప, కన్నె స్వామి శివ సాయి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని స్వామియే శరణమయ్యప్ప అంటూ భజనలు పాల్గొని స్వామి సేవలో తరించారు. ఈ సందర్భంగా గురు స్వాములు సదా గురుస్వామి, సుధాకర్ గురుస్వామి, సురేష్ సౌజన్యంతో అంగరంగ వైభవంగా పూజ నిర్వహించారు.





# సర్పంచిగా నూతనంగా ఎన్నికైన ఉప్పల విజయలక్ష్మి - లింగస్వామికి అభినందనల వెల్లువ

## శాలువాతో సత్కరించి అభినందనలు తెలుపుతున్న పలు సంఘాల నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ గా అత్యంత మెజార్టీతో గెలిచిన ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి కి పలువురు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు, సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి – లింగస్వామిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన మాజీ సర్పంచ్ దేశిడి ప్రభావతి, నరేందర్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి అనంత చంద్రశేఖర్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ, చింతకింది స్వామి గౌడ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, పాలకూరి కిరణ్ గౌడ్ బీసీ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, సురపల్లి వెంకటేశం, మోగుదాల శంకరయ్య, ఫయాజ్, రుద్ర భాస్కర్ గ్రామంలోని పలుకుల సంఘాల నాయకులు యువజన సంఘాల నాయకులు నూతన సర్పంచ్ కి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు





## సజ్జనార్ సంచలన నిర్ణయం... టాస్క్‌ఫోర్స్ పోలీసులకు షాకిచ్చిన సీపీ

### ఒకేసారి 80 మంది సిబ్బందిని బదిలీ చేసిన హైదరాబాద్ సీపీ

### కానిస్టేబుల్ నుంచి ఎస్సై వరకు ర్యాంకు అధికారుల అటాచ్

కొన్నేళ్లుగా టాస్క్‌ఫోర్స్‌లో పాతుకుపోయిన అధికారులుహైదరాబాద్ నగర సీపీ వీ.సీ. సజ్జనార్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు షాక్ ఇచ్చారు. ఇటీవల టాస్క్‌ఫోర్స్ పోలీసులపై అవినీతీ ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఆయన ఒక్కసారిగా 80 మంది సిబ్బందిని బదిలీ చేశారు. కానిస్టేబుల్ నుంచి ఎస్సై వరకు ర్యాంక్ అధికారులను అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. టాస్క్‌ఫోర్స్ ప్రక్షాళన కోసమే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.గత కొన్నేళ్లుగా టాస్క్‌ఫోర్స్‌లో అధికారులు బదిలీలు లేకుండా ఉన్నారు. ఇటీవలి కాలంలో టాస్క్‌ఫోర్స్ అధికారులపై అవినీతి ఆరోపణలు ఎక్కువయ్యాయి. ఒక నిందితుడిని తప్పించేందుకు పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలు కూడా వచ్చాయి. ఈ నేపథ్యంలో సీపీ సంచలన నిర్ణయం తీసుకున్నారు.




## త్వరలో బడ్జెట్.. ప్రతిపాదనలు పంపించాలని కోరిన తెలంగాణ ఆర్థిక శాఖ

తెలంగాణ రాష్ట్రంలో బడ్జెట్ కసరత్తు ప్రారంభమైంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పనకు తెలంగాణ ఆర్థిక శాఖ శ్రీకారం చుట్టింది. ఈ మేరకు అన్ని శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలను కోరింది. జనవరి 3వ తేదీలోపు ప్రతిపాదనలు పంపించాలని ఆర్థిక శాఖ అన్ని శాఖలకు సూచించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో సవరించిన ప్రతిపాదనలు కూడా పంపాలని కోరింది.అన్ని శాఖల నుంచి ప్రతిపాదనలు అందిన తర్వాత, శాఖల వారీగా మంత్రులు, కార్యదర్శులతో ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క సమీక్షలు జరిపి బడ్జెట్ కేటాయింపుల అంచనాలపై చర్చిస్తారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి లేదా మార్చి నెలలో శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు.ప్రస్తుత ఏడాది పన్నుల ద్వారా రూ. 1.75 లక్షల కోట్లకు పైగా ఆదాయం వస్తుందని ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రభుత్వం అంచనా వేసింది. ఇప్పటివరకు లక్ష కోట్ల రూపాయలు వచ్చినట్లు అంచనాలు ఉన్నాయి. మార్చి నాటికి పన్నుల వసూళ్లు బాగా పుంజుకుంటాయని భావిస్తున్నారు.

# సంసారంలోని కీచులాటలు క్రూరత్వం కిందికిరావు: సుప్రీంకోర్టు

### భర్త డబ్బుకు లెక్కలడగడం క్రూరత్వం కాదన్న సుప్రీంకోర్టు

### ఎన్నారై భర్త, అతడి కుటుంబంపై భార్య పెట్టిన గృహ హింస కేసు కొట్టివేత

### సంసారంలో జరిగే సాధారణ గొడవలను 498 కింద చూడలేమన్న ధర్మాసనం

భార్యకు డబ్బులిచ్చి, ఆపై ఆ డబ్బుకు లెక్కలు అడగడం క్రూరత్వం కిందకు రాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఓ ఎన్నారై సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, అతడి కుటుంబ సభ్యులపై భార్య పెట్టిన గృహ హింస కేసును కొట్టివేస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. సంసారంలో జరిగే సాధారణ గొడవలను, కీచులాటలను ఐపీసీ సెక్షన్ 498ఏ కింద నేరంగా పరిగణించలేమని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం తేల్చి చెప్పింది.అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేస్తున్న దంపతులకు 2016లో వివాహమైంది. వీరికి ఒక బాబు కూడా ఉన్నాడు. 2019లో ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో భార్య తన కొడుకుతో కలిసి హైదరాబాద్‌లోని పుట్టింటికి తిరిగి వచ్చారు. దాంపత్య హక్కుల పునరుద్ధరణ కోసం భర్త 2022లో నోటీసులు పంపగా, ఆ వెంటనే భార్య హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ పోలీసు స్టేషన్‌లో భర్త, అతడి కుటుంబంపై గృహ హింస, వరకట్న వేధింపుల కింద ఫిర్యాదు చేశారు.కుటుంబ ఖర్చుల కోసం డబ్బిచ్చిన ప్రతీసారీ భర్త లెక్కలు అడుగుతున్నారని, తనను, బిడ్డను ఆర్థికంగా పట్టించుకోకుండా ఇండియాలోని తన తల్లిదండ్రులకు మాత్రం లక్షల్లో డబ్బు పంపుతున్నారని ఆమె తన ఫిర్యాదులో ఆరోపించారు. గర్భవతిగా ఉన్నప్పుడు సరిగా చూసుకోలేదని, ప్రసవం తర్వాత బరువు తగ్గాలని వేధించారని కూడా ఆమె పేర్కొన్నారు.ఈ ఆరోపణలను పరిశీలించిన ధర్మాసనం ఇవి సంసారంలో జరిగే



సాధారణ వివాదాలు మాత్రమేనని అభిప్రాయపడింది. భర్త తన తల్లిదండ్రులకు డబ్బు పంపడాన్ని తప్పుబట్టలేమని, ఖర్చులకు లెక్కలడగడాన్ని క్రూరత్వంగా పరిగణించలేమని స్పష్టం చేసింది. బరువు తగ్గమని చెప్పడం వంటివి వ్యక్తిగత గుణాన్ని సూచిస్తాయి తప్ప, సెక్షన్ 498ఏ కింద నేరం కాదని పేర్కొంది. ఈ కేసులో తొలుత తెలంగాణ హైకోర్టు భర్త పిటిషన్‌ను తిరస్కరించడంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. భార్య చేసిన ఆరోపణలు నిరాధారంగా ఉన్నాయని పేర్కొంటూ సర్వోన్నత న్యాయస్థానం ఎఫ్ఐఆర్‌ను రద్దు చేసింది.

# పౌల్ట్రీ చరిత్రలోనే తొలిసారి.. కొండెక్కిన కోడిగుడ్డు ధర!

### రికార్డు స్థాయికి చేరిన కోడిగుడ్డు ధరలు

### రిటైల్ మార్కెట్లో ఒక్కో గుడ్డు ధర రూ.8

### ఉత్పత్తి తగ్గడమే ధరల పెరుగుదలకు ప్రధాన కారణం

### మరో 2 నెలల పాటు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం

సామాన్యుడి పౌష్టికాహారమైన కోడిగుడ్డు ధరలకు రెక్కలొచ్చాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ధరలు రికార్డు స్థాయికి చేరడంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. కొద్ది నెలల క్రితం రిటైల్ మార్కెట్లో రూ.5 నుంచి రూ. 6 వరకు పలికిన ఒక్కో గుడ్డు ధర, ప్రస్తుతం రూ.8కి చేరింది. హోల్‌సేల్ మార్కెట్లోనే గుడ్డు ధర రూ.7.30 పైగా పలుకుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.కొద్ది రోజుల క్రితం వరకు 30 గుడ్లు ఉన్న ట్రే ధర రూ.160 నుంచి రూ.170 మధ్య ఉండగా, ఇప్పుడు హోల్‌సేల్‌లోనే రూ.210 నుంచి రూ.220కి పెరిగింది. మరోవైపు, నాటు కోడిగుడ్డు ధర ఒక్కొక్కటి రూ.15 వరకు విక్రయిస్తున్నారు. డిమాండ్‌కు తగిన ఉత్పత్తి లేకపోవడమే ఈ ఆకస్మిక పెరుగుదలకు ప్రధాన కారణంగా పౌల్ట్రీ పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.గతంలో తెలుగు రాష్ట్రాల్లో రోజుకు సుమారు 8 కోట్ల గుడ్ల ఉత్పత్తి జరిగేది. అయితే, కోళ్లకు అవసరమైన దాణా, మక్కలు, చేపపొట్టు వంటి ముడిసరుకుల ధరలు విపరీతంగా పెరగడంతో చాలా మంది రైతులు ఫారాల నిర్వహణను నిలిపివేశారు. దీంతో గుడ్ల ఉత్పత్తి గణనీయంగా పడిపోయింది."ప్రస్తుతం హోల్‌సేల్‌లో రూ.7.30, రిటైల్‌లో రూ.8 పలుకుతున్న ధర పౌల్ట్రీ చరిత్రలోనే ఆల్ టైమ్ గరిష్ఠం. మరో రెండు నెలల పాటు ఇదే ధర కొనసాగే అవకాశం ఉంది" అని కోడిగుడ్ల వ్యాపారి ఒకరు తెలిపారు. ఉత్పత్తి సాధారణ స్థాయికి వచ్చే వరకు ధరలు తగ్గే అవకాశం లేదని నిపుణులు అంచనా వేస్తున్నారు.





## స్ఫూర్తి కళాశాలకు విచ్చేసిన నలగొండ డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాస్ నేత పున్న కైలాస్ నేతకు స్వాగతం పలికి కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

రామంతపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి : రామంతపూర్ లోని స్ఫూర్తి ఉమెన్స్ డిగ్రీ కళాశాలకు మర్యాదపూర్వకంగా విచ్చేసిన నల్లగొండ డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాస్ నేత. డిసిసి ప్రెసిడెంట్ అయినా తర్వాత మొదటిసారి కళాశాలకు రావడంతో స్వాగతం పలికిన కళాశాల సిబ్బంది, కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాస్ నేతను ఘనంగా సన్మానించి జ్ఞాపకను అందజేశారు. సందర్భంగా వారు స్థానిక సర్పంచ్ ఎన్నికల ఫలితాలు, విద్యాసంస్థలపై, పలు రాజకీయ విషయాలపై మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాలల ఫీజు రియంబర్స్మెంట్ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. పున్న కైలాస్ నేత సానుకూలంగా స్పందించి, ఫీజు రియంబర్స్మెంట్ విషయాన్ని సీఎంతో మరోసారి చర్చిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో స్ఫూర్తి డిగ్రీ కళాశాల సిబ్బంది, పాత్రికేయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి సేవల ఫలితమే.. గ్రామానికి ఒక సేవకుడిని గెలిపించుకున్నాము

### స్వామివారి ఆశీస్సులతోనే భారీ మెజారిటీ : దూసరి వెంకటేష్ గురు స్వామి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం అయ్యప్ప సన్నిధానంలో ఉప్పల లింగస్వామి దంపతులు అనేక పూజలు నిర్వహించడం, అయ్యప్ప స్వాములకు శబరి యాత్ర లో ఆర్థిక సహాయం అందించడం, అయ్యప్ప పడిపూజ లో పాల్గొని అయ్యప్ప సేవలో నడయాడిన ఉప్పల విజయలక్ష్మి -లింగస్వామి కి స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో భారీ మెజార్టీ లభించిందని దూసరి వెంకటేష్ గౌడ్ గురుస్వామి అన్నారు

## చలి పంజాకు విలవిల్లాడుతున్న తెలంగాణ

తెలంగాణ వ్యాప్తంగా చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. పలు జిల్లాలు చలి పులి పంజాకు చిక్కి విలవిలలాడుతున్నాయి. శనివారం ఉదయం సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలో రాష్ట్రంలోనే అత్యల్పంగా 4.5 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఈ సీజన్‌లో ఇదే అత్యంత తక్కువ ఉష్ణోగ్రత కావడం గమనార్హం. గత పదిహేను రోజులుగా ఈ ప్రాంతంలో చలి తీవ్రత అధికంగా ఉంది.కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. సిర్పూర్(యు) మండలంలో 4.8 డిగ్రీలు, తిర్యాణి మండలం గిన్నెధరిలో 5.1 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం అర్లి(టి)లో 5.9 డిగ్రీలకు ఉష్ణోగ్రత పడిపోయింది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని సుమారు 60 ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాయి.ఇక నిజామాబాద్, కామారెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోనూ చలి ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. నిజామాబాద్ జిల్లా బోధన్‌లో 8.2 డిగ్రీలు, కామారెడ్డి జిల్లా గాంధారిలో 7.4 డిగ్రీలు, నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి సమీపంలో 8.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం వేళల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లోకి బీఆర్ఎస్

స్పష్టం చేశారు.పార్టీ మారిన ఎమ్మెల్యేల అంశాన్ని ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ కార్యాలయంలో ప్రెస్‌మీట్ పెట్టి బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. అభివృద్ధి పేరుతో పార్టీలు మారిన ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి ఉప ఎన్నికలకు వెళ్లే ధైర్యం ఉంటే ప్రభుత్వం ముందుకు రావాలని సవాల్ విసిరారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ నుంచి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం లేదన్నారు.ఇదిలా ఉండగా, రైతులకు యూరియా అందుబాటులో లేకపోవడాన్ని కప్పిపుచ్చేందుకే ప్రభుత్వం మొబైల్ యాప్ విధానాన్ని తెస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువులు సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ వంటి పథకాలు పక్కనబెట్టడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక వైఖరిని చూపుతోందన్నారు.గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులపై పూర్తిస్థాయి అధికారం సర్పంచులు, పాలక మండలికే ఉంటుందని పేర్కొన్న కేటీఆర్, ప్రజా అవసరాలకే నిధులు ఖర్చు చేయాలని కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, మాజీ మంత్రులు పాల్గొన్నారు.

## మత విద్వేషాలకు చోటు లేదు: సీఎం రేవంత్

వెనక్కి తగ్గబోమని రేవంత్‌రెడ్డి తెలిపారు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సన్నబియ్యం పంపిణీ, రైతులకు రుణమాఫీతో పాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ అమలు చేస్తున్నామని వివరించారు."తెలంగాణ రైజింగ్2047 విజన్‌కు అనుగు ణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం. సంక్షేమంలో, అభివృద్ధిలో దేశంలోనే నంబర్‌వన్ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అని సీఎం అన్నారు.